తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
గురువారం
24 సెప్టెంబర్ 2026
పేజీలు : 8

# ఉండ్రాళ్లయ్య.. వెళ్లిరావయ్య..

రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 23 (జనంసాక్షి)

వేములవాడ మున్సిపల్ పరిధిలో చిన్నవి, పెద్దవి కలిసి సుమారు 500 పై చిలుకు వినాయకులను ప్రతిష్ఠించారు. తొమ్మిది రోజులపాటు ప్రత్యేక పూజలు,కుంకుమ పూజలు,అన్నదానాలు,అభిషేకాలు నిర్వహించిన అనంతరం బుధవారం గణనాథులను నిమజ్జనం చేసేందుకు ఆలయ గుడి చెరువులోకి తరలించారు. గణనాథుని ఊరేగింపులో డప్పు చప్పుల మధ్య నృత్యాలు చేస్తూ గణనాథుని నిమజ్జనానికి తరలించారు. ఊరేగింపులో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు డిఎస్పి శ్రీనివాసులు తెలిపారు. మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు మున్సిపల్ కమిషనర్ లోకేష్ ల ఆధ్వర్యంలో గుడి చెరువులోని నిమజ్జన ప్రాంతంలో భారీ క్రేన్లను ఏర్పాటు చేసి నిమజ్జన్న కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఆలయ పార్కింగ్ స్థలంలో ప్రత్యేక దయాస్ ఏర్పాటు చేసి గణనాథులకు స్వాగతం పలకడంతో పాటు పలు సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. గణేష్ నిమజ్జనం చూసేందుకు పట్టణంలోని మహిళలు భక్తులు అధిక సంఖ్యలో నిమజ్జల ప్రాంతానికి తరలివచ్చారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పట్టణ సీఐ వీర ప్రసాద్ పర్యవేక్షణలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.


డప్పు చప్పుల మధ్య యువకుల నృత్యాలతో గణనాథుల ఊరేగింపు..

# నిఘా నీడలో గణేష్ నిమజ్జన శోభాయాత్ర

- శోభయాత్ర వెళ్లే మార్గంలో3 డ్రోన్లు, అదనంగా 162 సీసీ కెమెరాల తో ప్రత్యేక నిఘా- ట్రాఫిక్ డైవర్షన్లు
- ఎలాంటి అవాంఛనీ సంఘటనలు తలెత్తినా వెంటనే డయల్ కు112 సమాచారం అందించాలి
- భక్తి మనసులో.. బాధ్యత మన చేతుల్లో.. సమిష్టి సహకారంతో సురక్షమైన గణేష్ నిమజ్జనం కు జిల్లా ఎస్పీ పిలుపు..
- గణేష్ బందోబస్తును ఉద్దేశించి అధికారులకు సిబ్బందికి దిశా నిర్దేశం చేసిన జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర
- కామారెడ్డి పట్టణంలో పటిష్ట బందోబస్తు.. 420 మంది పోలీసులతో భద్రతా ఏర్పాట్లు పూర్తి




కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 23 (జనంసాక్షి):

కామారెడ్డి పట్టణంలో గణేష్ నిమజ్జన శోభాయాత్రను ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహించేందుకు జిల్లా పోలీసు శాఖ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. శోభాయాత్ర సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా సుమారు 420 మంది పోలీసు అధికారులు, సిబ్బందితో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్టు జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, ఐపీఎస్ తెలిపారు.జిల్లా పోలీస్ కార్యాలయంలో గణేష్ నిమజ్జన బందోబస్తుపై అధికారులు, సిబ్బందితో ఎస్పీ సమీక్ష నిర్వహించి విధులపై దిశానిర్దేశం చేశారు. శోభాయాత్ర మార్గంలో 162 సీసీ కెమెరాలు, 3 డ్రోన్లతో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జనసంచారం అధికంగా ఉండే ప్రాంతాలు, ప్రధాన ట్రాఫిక్ జంక్షన్లు, నిమజ్జన ఘాట్ల వద్ద అదనపు బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు అవసరమైన చోట్ల బారికేడింగ్, ట్రాఫిక్ డైవర్షన్లు అమలు చేయనున్నట్లు పేర్కొన్నారు.శోభాయాత్ర రూట్‌లో విధులు నిర్వహించే పోలీసు సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ సూచించారు. ఎలాంటి అవాంఛనీయ వార్తా లోపలి పేజీలో

# ఐ.టీ టవర్‌ను సందర్శించిన కలెక్టర్

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 23 జనంసాక్షి:

నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఐ.టీ టవర్ ను కలెక్టర్ భావేష్ మిశ్రా బుధవారం సందర్శించారు. ఐ.టీ టవర్ కేంద్రంగా కొనసాగుతున్న వివిధ కంపెనీల వివరాలను, వాటి పనితీరు గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం 13 కంపెనీలలో 380 మంది వరకు పని చేస్తున్నారని టీ.జీ.ఐ.ఐ.సీ జోనల్ మేనేజర్ శివ ప్రసాద్ కలెక్టర్ దృష్టికి తెచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆయా కంపెనీల నిర్వాహకులను, అందులో పని చేస్తున్న ఐ.టీ ఉద్యోగులను కలిసి స్థానికంగా అన్ని సదుపాయాలు అందుబాటులో ఉన్నాయా అని ఆరా తీయగా, వారు సంతృప్తి వ్యక్తం చేశారు. సాధ్యమైనంత మేరకు ఎక్కువ కంపెనీలు స్థానికంగా నెలకొల్పేలా చూడాలని, తద్వారా ఈ ప్రాంత యువతకు స్థానికంగా మరింత ఎక్కువ సంఖ్యలో ఉద్యోగ అవకాశాలు లభించేందుకు ఆస్కారం ఉంటుందని కలెక్టర్ సూచించారు. వినూత్న ఆలోచనలు, సరికొత్త ఆవిష్కరణలతో ముందుకు వచ్చే స్టార్ట్ అప్ కంపెనీలకు ఐ.టీ టవర్ చక్కటి వేదికగా నిలుస్తుందని, దీనిని ఔత్సాహికులు సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. కలెక్టర్ వెంట టీ.జీ.ఐ.ఐ.సీ ఏ.ఈ శివకృష్ణ ఉన్నారు.





# వినాయకుడి వద్ద అన్నదానం ప్రారంభించిన కలెక్టర్

- ఉద్యోగులు, సిబ్బందికి స్వయంగా వడ్డించిన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్
- అందరితో కలిసి భోజనం



రాజన్న సిరిసిల్ల బ్యూరో, సెప్టెంబర్ 23 (జనంసాక్షి);

గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ఏర్పాటు చేసిన వినాయకుడి వద్ద బుధవారం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని భోజన విరామ సమయంలో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయా శాఖల అధికారులు, సిబ్బంది, సందర్శకులకు కలెక్టర్ స్వయంగా భోజనం వడ్డించారు.అనంతరం అధికారులు, సిబ్బందితో కలిసి జిల్లా కలెక్టర్ భోజనం చేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, జిల్లా రెవెన్యూ అధికారి జయశ్రీ, సీపీఓ శ్రీనివాసాచారి, డీడబ్ల్యూఓ లక్ష్మీరాజం, డీఏఓ అఫ్జల్ బేగం, జిల్లా ఉద్యానవన అధికారి శరత్ బాబు, డీవైఎస్ఓ రాందాస్, కలెక్టరేట్ ఏవో, పర్యవేక్షకులు రాం రెడ్డి, శ్రీకాంత్, శ్రావణ్, తదితరులు పాల్గొన్నారు.

జనంసాక్షి

## నిఘా నీడలో గణేష్ నిమజ్జన శోభాయాత్ర



పరిస్థితులు ఎదురైనా సమన్వయంతో, ఓపికతో వెంటనే స్పందించాలని ఆదేశించారు. భక్తుల భద్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ నిర్దేశిత రూట్ మ్యాప్ ప్రకారం శోభాయాత్ర సాఫీగా సాగేలా చర్యలు చేపట్టినట్లు తెలిపారు.

పోలీసుల సూచనలు పాటించాలి

గణేష్ నిమజ్జన శోభాయాత్రలో పాల్గొనే భక్తులు పోలీసుల సూచనలు, నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని ఎస్పీ కోరారు. అత్యుత్సాహంతో ప్రమాదకర విన్యాసాలు చేయడం, ఇతరులకు ఇబ్బంది కలిగించేలా వ్యవహరించడం చేయవద్దని సూచించారు. మహిళలు, చిన్నారులు, వృద్ధుల భద్రతపై గణేష్ మండపాల నిర్వాహకులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు.

మద్యం సేవించి శోభాయాత్రలో పాల్గొనడం, వాహనాలు నడపడం చేయకూడదని సూచించారు. వాహనదారులు ట్రాఫిక్ పోలీసుల సూచనలను పాటిస్తూ నిర్దేశిత మార్గాల్లోనే ప్రయాణించాలని తెలిపారు. డీజేలు, సౌండ్ సిస్టమ్స్‌కు సంబంధించి అమలులో ఉన్న నిబంధనలు, శబ్ద పరిమితులను తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేశారు.

నిమజ్జన ఘాట్ల వద్ద అప్రమత్తత

నిమజ్జన ప్రాంతాల్లో పిల్లలు, ఈత రాని వారు నీటిలోకి దిగకుండా తల్లిదండ్రులు, నిర్వాహకులు జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్పీ సూచించారు. నిమజ్జనం సమయంలో పోలీసు, రెవెన్యూ, మున్సిపల్ శాఖల సిబ్బంది సూచనలను తప్పనిసరిగా పాటించాలని కోరారు.

అనుమానాస్పద వ్యక్తులు, వస్తువులు కనిపించినా లేదా ఏదైనా అవాంఛనీయ పరిస్థితి ఎదురైనా వెంటనే సమీపంలోని పోలీసులకు లేదా డయల్ 112కు సమాచారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## జాతీయ స్థాయి థాంగ్-టా పోటీలకు ఐపీఎస్ విద్యార్థులు

### - అభినందించిన పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్‌కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ




**సుల్తానాబాద్,సెప్టెంబర్ 23(జనంసాక్షి) :**
జాతీయ స్థాయి థాంగ్–టా మార్షల్ ఆర్ట్స్ పోటీలకు సుల్తానాబాద్ పట్టణంలోని ఇండియన్ పబ్లిక్ పాఠశాలకు చెందిన నలుగురు విద్యార్థులు ఎంపికయ్యారు. ఈ నెల 28, 29, 30 తేదీల్లో జమ్మూకశ్మీర్‌లోని శ్రీనగర్‌లో నిర్వహించనున్న జాతీయ స్థాయి పోటీల్లో వారు పాల్గొననున్నారు.ఇటీవల హైదరాబాద్‌లో రాష్ట్ర థాంగ్–టా మార్షల్ ఆర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి పోటీల్లో ఐపీఎస్ విద్యార్థులు ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించారు. ఏ. అద్వైత్ 56 కేజీల విభాగంలో, ఎం. సంప్రీత్ 46 కేజీల విభాగంలో, కె. మైత్రి వరుణ్ 52 కేజీల విభాగంలో, టి. ధనుష్‌కుమార్ 56 కేజీల విభాగంలో ఎంపికయ్యారు.జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్‌కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీసేందుకు పాఠశాలలో విద్యతోపాటు క్రీడలకు ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు. రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయికి ఎంపిక కావడం పాఠశాలకు గర్వకారణమన్నారు. శ్రీనగర్‌లో జరిగే జాతీయ పోటీ ల్లోనూ ఉత్తమ ప్రతిభ కనబరిచి పతకాలు సాధించాలని ఆకాంక్షించారు. జాతీయ స్థాయికి ఎంపికైన విద్యార్థులకు ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపల్ సునీత,మేనేజర్ శివ,వ్యాయామ ఉపాధ్యాయులు సత్యనారాయణ,సతీష్,జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

### కింగ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా గణేష్ నిమజ్జన కార్యక్రమం

**సుల్తానాబాద్,సెప్టెంబర్ 23(జనంసాక్షి) :**
మండలంలోని కో మండ్ల పల్లిలో కింగ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణేష్ నిమజ్జన కార్యక్రమాన్ని ఘనంగా అంగరంగ వైభవంగా నిర్వహించారు.నీరుకుల సర్పంచ్ కాంపల్లి సతీష్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున యువత పాల్గొని, గణేష్ నిమజ్జన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో సాంప్రదాయ పద్ధతిలో నిర్వహించారు. బాజా భజంత్రీలు ఏర్పాటు చేసి ఊరేగింపుగా బయలుదేరగా మహిళలు ప్రజలు పెద్ద ఎత్తున గణేశునికి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కాంపల్లి సతీష్ కుమార్ మాట్లాడుతూ గణేష్ ని దయవల్ల ప్రజలందరూ సుభిక్షంగా సుఖ సంతోషాలతో ఉండాలని గణేష్ ని కోరారు.



## ఘనంగా గణేష్ నిమర్జన ఏర్పాట్లు

- ◆నవరాత్రులు నియమనిష్టలతో పూజించిన వినాయకులను ప్రశాంత వాతావరణంలో నిమజ్జనం జరుపుకోవాలి
- ◆ ప్రజలందరూ ఆ విఘ్నేశ్వరుని ఆశీస్సులతో సుభిక్షంగా ఉండాలి
- ◆రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు

**పెద్దపల్లి,సెప్టెంబర్ 23(జనంసాక్షి) :**
పెద్దపల్లి పట్టణంలోని ఎల్లమ్మ గుండమ్మ చెరువు కట్ట వద్ద బుధవారం గణపతి నిమర్జన వేడుకలను మున్సిపల్ చైర్మన్, కమిషనర్, పోలీస్ యంత్రాంగంతో మరియు స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించి ఎంతో నిష్టతో నవరాత్రులు పూజలు నిర్వహించిన గణనాథుడిని భారీ క్రేన్ ద్వారా నిమర్జనం చేసిన గౌరవ ప్రభుత్వ విప్ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు.అనంతరం ప్రభుత్వ విప్ విజయరమణ రావు ని వేదపండితులు వేదమంత్రాలతో ఘనంగా ఆశీర్వదించి సన్మానించడం జరిగింది.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే విజయరమణరావు మాట్లాడుతూ పెద్దపల్లి నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజలు గణపతి నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో తొమ్మిది రోజులు జరుపుకొని నేడు నిమజ్జన కార్యక్రమాలను శాంతియుతంగా జరుపుకోవాలని నిమర్జన వేడుకల్లో ప్రజలు సమయపాలన పాటించి నియమ నిష్ఠలతో ప్రశాంత వాతావరణంలో నిమర్జన వేడుకలు నిర్వహించుకోవాలని కోరారు. పెద్దపల్లి మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో పెద్దపల్లి ఎల్లమ్మ చెరువు కట్టపై నిమజ్జన వేడుకలకు సర్వం సిద్ధం చేశామన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ శాఖ వారు పెద్దపల్లి సబ్ డివిజన్లోని పోలీసు బలగాలను అణువణునా మోహరించి పకడ్బందీ ఏర్పాట్లు చేశారన్నారు. విద్యుత్ అంతరాయం ఏర్పడకుండా విద్యుత్ శాఖ సర్వం సిద్ధం చేసిందని పేర్కొన్నారు. సింగరేణి కోల్ మైన్స్ నుండి భారీ క్రేన్లను తెప్పించి ఎలాంటి ఇబ్బందులు జరగకుండా నిర్మాణానికి పూర్తి ఏర్పాట్లు చేశామని ఈ సౌకర్యాలను ప్రజలందరూ వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నూగిళ్ల మల్లయ్య,కౌన్సిలర్లు మరియు మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్,తహసీల్దార్ రాజయ్య, ఏసిపి జి కృష్ణ సిఐ కే ప్రవీణ్ కుమార్, ఎస్ఐలు కే నరేష్, జై నరేష్,ఎం మధుకర్ సంబంధిత అధికారులు,మున్సిపల్ అధికారులు,సిబ్బంది మరియు ప్రజాప్రతినిధులు,సింగిల్ విండో చైర్మన్లు,డైరెక్టర్లు, విద్యుత్ అధికారులు,కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు,పట్టణ వాసులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## విధులకు ఆటంకం కలిగించిన పలువురిపై కేసు నమోదు

**ఎడపల్లి, సెప్టెంబర్ 23 ( జనంసాక్షి ) :**
గణేష్ నిమజ్జనం బందోబస్తు విధుల్లో ఉన్న పోలీసులకు ఆటంకం కలిగించినందుకు పలువురిపై కేసు నమోదు చేసినట్లు ఎడపల్లి ఎస్సై ముత్యాల రమ బుధవారం తెలిపారు. ఆమె తెలిపిన వివరాల ప్రకారం ఎడపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని జంలం గ్రామంలో గణేష్ నిమజ్జనం సందర్భంగా బందోబస్తు విధుల్లో ఉన్న పోలీసు సిబ్బంది విధులకు ఆటంకం కలిగించిన ఘటనపై కేసు నమోదు చేసినట్లు ఎడపల్లి పోలీసులు తెలిపారు. ఈనెల 22వ తేదీన 9వ రోజు గణేష్ నిమజ్జనం సందర్భంగా జంలం గ్రామంలో బందోబస్తు విధుల నిమిత్తం ఫిర్యాదుదారు పాల్దే సృజన్ తో పాటు ఎం. సాయి , ఎస్. రణధీర్ లను నియమించారు. 23 వ తేదీ తెల్లవారుజామున సుమారు 12:30 గంటల సమయంలో, జమ్లం గ్రామంలోని వివేకానంద ఎక్స్ రోడ్ వద్దకు గణేష్ విగ్రహాలు చేరుకున్న సమయంలో, ఏ గణేష్ విగ్రహాన్ని ముందుగా ఊరేగింపులో తీసుకెళ్లాలనే విషయమై గణేష్ కమిటీ సభ్యులు రవీందర్ గౌడ్, మనోహర్, మనోజ్ తదితరులు పరస్పరం గొడవకు దిగినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. దీంతో శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ఉండేందుకు పోలీస్ కానిస్టేబుల్ పాల్దే సృజన్ మరియు ఎస్. రణధీర్ లు అక్కడికి వెళ్లి గొడవను నివారించేందుకు ప్రయత్నిస్తూ, సంబంధిత వ్యక్తులకు నచ్చజెప్పారు. అదే సమయంలో ఎం. సాయి తన మొబైల్ ఫోన్‌లో జరిగిన ఘటనను వీడియో రికార్డు చేస్తుండగా మంగళ్‌పహాడ్ గ్రామానికి చెందిన రవి, ఎం. సాయి వద్ద ఉన్న మొబైల్ ఫోన్‌ను లాక్కున్నట్లు, అలాగే జమ్లం గ్రామానికి చెందిన రవీందర్ గౌడ్, మనోజ్, మనోహర్ మరియు మరికొందరు వ్యక్తులు విధి నిర్వహణలో ఉన్న పోలీసు సిబ్బందిని అడ్డుకుని వారి విధులకు ఆటంకం కలిగించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఫిర్యాదు స్వీకరించిన ఎడపల్లి పోలీస్ స్టేషన్ ఎస్ఐ ఎం. రమ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

### కూలి పనులకు వెళ్లిన మహిళలపై అకాల వర్షం తో పిడుగు

### - ఒకరు మృతి, మరొకరికి తీవ్ర గాయాలు

**పెద్దపల్లి,సెప్టెంబర్ 23(జనంసాక్షి) :**



జూలపల్లి మండలం బాలరాజు పల్లె గ్రామానికి చెందిన కుంటూరి మల్లేశం అనే రైతుకు కూలీ పని కోసం ధర్మారం మండలం సోమనపల్లి గ్రామానికి చెందిన మారం అంజమ్మ(60) కొత్తూరు గ్రామానికి చెందిన లక్ష్మి (50)అనే మహిళ లు కూలి పనికి రావడం జరిగింది. బుధవారం మధ్యాహ్నం కురిసిన భారీ వర్షానికి ఒక్కసారిగా పిడుగు పడడంతో అంజమ్మ అనే మహిళ అక్కడికక్కడే మృతి చెందగా, మరొక మహిళ లక్ష్మికి తీవ్ర గాయాలు కావడంతో స్థానికులు హుటా హుటిన కరీంనగర్ లోని ఓ వైద్యశాలకు చికిత్స నిమిత్తం పంపించారు. సమాచారం తెలుసుకున్న జూలపల్లి ఎస్ ఐ బి. మల్లేశం సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు తెలుసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## టీ.కే రమేష్ కు నివాళులు అర్పించిన ప్రభుత్వ విప్ విజయరమణ రావు

**సుల్తానాబాద్, సెప్టెంబర్ 23 (జనంసాక్షి) :**



సుల్తానాబాద్ టీవీ,9 సిటీ కేబుల్ సీనియర్ పాత్రికేయులు టి.కే రమేష్ బుధవారం గుండె పోటుతో మరణించడంతో ప్రభుత్వవిప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు,సుల్తానాబాద్ లోని వారి నివాసానికి వెళ్లి ప్రార్థివ దేహానికి పూలమాల వేసి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి సంతాపన్ని తెలిపారు. వారికి అన్నివిధాలుగా అండగా ఉంటామని మనోధైర్యాన్ని కల్పించారు. నిత్యం వార్త సేకరణలో తనదైన శైలిలో వార్త సేకరణ చేసేవారని,రమేష్ మరణ వార్త తనను కలచి వేసిందని విజయ రమణారావు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ చైర్మన్ ప్రకాష్ రావు, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్,కౌన్సిలర్లు మీడియా మిత్రులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నాకు ప్రాణహాని ఉంది



- నా ఇంటి నిర్మాణాన్ని అడ్డుకుంటున్నారు. ఓ మహిళ ఆవేదన
- అధికారులు చర్యలు తీసుకోవాలి
- నిబంధనల మేరకే ఇంటి నిర్మాణం చేస్తున్నాం
- పేదలు ఇంటి నిర్మాణం చేసుకోవద్దా? పేదలకు ఒకరూల్!!! పెద్దలకు మరొక రూలా!!!
- అధికారులు కొంచెం ఆలోచించండి. బండి రాధిక ఆవేదన!!

**సుల్తానాబాద్,సెప్టెంబర్ 23(జనంసాక్షి) :** పైసా పైసా ప్రోగు చేసుకొని, ఇంటి నిర్మాణం కోసం ప్లాట్ కొని, ఆ ప్లాట్ లో ఇంటి నిర్మాణం చేసుకుంటే అడుగడుగునా అడ్డంకులు బెదిరింపులు భయభ్రాంతులకు గురి చేస్తున్నారని పట్టణానికి చెందిన బండి రాధిక తన ఆవేదనను వ్యక్తం చేశారు. వివరాలలోకి వెళితే గణేష్ నగర్ కు చెందిన బండి రాధిక, 2024 సంవత్సరంలో భూసారపు రాజలింగు వద్ద సుల్తానాబాద్ శివారు సర్వేనెంబర 940/ఈ/1/1/1/1/1 గణేష్ నగర్ లో,250.50 గజాల స్థలాన్ని కొలుగోలు చేశానని తెలిపారు. గతంలో నిర్మాణం చేసుకున్న ఇంటిని విక్రయించి, అట్టి డబ్బులతో మున్సిపల్ నిబంధనల మేరకు ఆన్లైన్ పర్మిషన్ తీసుకొని గణేష్ నగర్ లోని అపార్ట్మెంట్ ఎదురుగా ఇంటి నిర్మాణం చేసుకుంటుండగా, కావాలని అంగ బలం అధికార బలం ఉంది కదా అని, పట్టణానికి చెందిన ఓ వ్యక్తి మమ్మల్ని బెదిరింపులకు పాల్పడుతూ, భయభ్రాంతులకు గురి చేస్తున్నారని బండి రాధిక ఆరోపించింది. తన భర్త బండి రామ్మోహన్ చికెన్ సెంటర్ నిర్వహిస్తూ జీవిస్తున్నామన్నారు. పేదలకు ఒక న్యాయం, పెద్దలకు మరొక న్యాయమా అంటూ తన ఆవేదనను వ్యక్తపరిచింది. ప్రజా ప్రతినిధి ముసుగులో తాము 30 ఫీట్ల సెట్ బ్యాక్ అయినా కూడా ఇంకా సెట్ బ్యాక్ కావాలంటూ తన పలుకుబడిని ఉపయోగించి తాను ఇంటి ముందు నిర్మాణం చేసుకుంటున్న కాంపౌండ్ వాల్ ను నిలిపివేశారని తెలిపింది. అధికారులకు ప్రజాప్రతినిధులకు విన్నవించుకున్నా కానీ తనకు న్యాయం జరగడం లేదని బండి రాధిక తెలిపారు. తాము మున్సిపల్ నిబంధనల ప్రకారమే ఇంటి నిర్మాణాన్ని చేసుకుంటున్నామని, సంబంధిత అధికారులు చొరవ చూపి మా యొక్క ఇంటి నిర్మాణాన్ని నిలుపుదల చేయవద్దని బండి రాధిక అధికారులను ప్రజాప్రతినిధులను వేడుకున్నారు. లేనియెడల మాకు ఆత్మహత్య శరణ్యమని బండి రాధిక తన ఆవేదనను వెలిబుచ్చారు. ఇప్పటికైనా సంబంధిత మున్సిపల్ అధికారులు, ప్రజా ప్రతినిధులు పోలీస్ అధికారులు మా యొక్క ఇంటి నిర్మాణానికి చొరవ చూపాలని బండి రాధిక కోరారు.

## పండుగ పూట సుల్తానాబాద్ లో విషాదం

**గుండెపోటుతో టీవీ.9 రిపోర్టర్ టీ.కే రమేష్ మృతి**



**సుల్తానాబాద్,సెప్టెంబర్ 23(జనంసాక్షి) :** పండుగ పూట సుల్తానాబాద్ లో విషాదాన్ని నింపింది. సుల్తానాబాద్ ఒక్కసారిగా గుండె చెదిరింది. టీవీ9 సిటీ కేబుల్ సీనియర్ రిపోర్టర్ తొర్రికొండ రమేష్ గుండెపోటుతో మరణించాడన్న చేదు వార్త ఒక్కొక్కరి గుండె పగిలే విధంగా రోదనలో మునిగిపోయారు. ఎప్పుడు అందరితో కలివిడిగా ఉంటూ నిత్యం వార్త సేకరణలో తనదైన శైలిలో దూసుకుపోయే రమేష్ మరణించాడు అంటే నమ్మరాని శ క్యంగా మారింది. వాట్సాప్ గ్రూపులలో రమేష్ గుండెపోటుతో మృతి చెందిన వార్త సుల్తానాబాద్ మున్సిపల్ తో పాటు మండలంలోని అన్ని గ్రామాల ప్రజాప్రతినిధులు ప్రజలు ఒక్కసారి ఆందోళనకు గురయ్యారు. రమేష్ లేదన్న చేదువార్తను ఎవరు జీర్ణించుకోలేక పోతున్నారు. రమేష్ మృతి తీరని లోటని ఆయనకు ఆత్మ శాంతి కలగాలని పలువురు కోరుకుంటున్నారు.

## వినాయక నిమజ్జనం కొరకు క్రేన్ ఏర్పాటు



**సుల్తానాబాద్, సెప్టెంబర్ 23 (జనంసాక్షి) :** బుధవారం పట్టణంలోని వినాయక నిమజ్జనాన్ని పురస్కరించుకుని ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ప్రభుత్వ విప్ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు ఆదేశాల మేరకు మున్సిపల్ పాలకవర్గం చే సుల్తానాబాద్,పూసాలలో క్రేనులను ఏర్పాటు చేసినట్లు మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ కమిషనర్ రమేష్ తెలిపారు. సుల్తానాబాద్ పట్టణంలోని పెద్ద చెరువు లో మొదటగా చిల్డ్రన్ హోమ్ గణేషుడిని డిపార్ట్మెంట్ వారితో కలిసి నిమజ్జనం కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ కమిషనర్ రమేష్ వేగోళం అబ్బయ్య గౌడ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు కమిషనర్ పోలీసు డిపార్ట్మెంట్ వారు. ఎలక్ట్రిసిటీ ఏడి హెల్త్ డిపార్ట్మెంట్ ఏఎన్ఎంలు,ఆశ వర్కర్లు. మున్సిపల్ సిబ్బంది పట్టణ ప్రజలు పాల్గొన్నారు.



## నిమజ్జనోత్సవానికి పటిష్ట ఏర్పాట్లు..

**- అధికారులు అప్రమత్తంగా ఉండాలి..**

**సీపీ అంబర్ కిషోర్ ఝా**

**- గోదావరిఖని గోదావరి బ్రిడ్జి నిమజ్జన పాయింట్‌ను పరిశీలించిన సీపీ, కలెక్టర్..**

**గోదావరిఖని, జనంసాక్షి :** గణపతి నిమజ్జనోత్సవాన్ని ప్రశాంత వాతావరణంలో, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా నిర్వహించేందుకు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. బుధవారం గోదావరిఖని గోదావరి బ్రిడ్జి వద్ద ఏర్పాటు చేసిన నిమజ్జన పాయింట్‌ను సీపీ అంబర్ కిషోర్ ఝా, కలెక్టర్ కోయ శ్రీహర్షతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా నిమజ్జన ఏర్పాట్లు, శోభాయాత్ర మార్గం, భద్రతా చర్యలు, ట్రాఫిక్ నియంత్రణ,భక్తులకు కల్పించాల్సిన సౌకర్యాలపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. శోభాయాత్ర, నిమజ్జన కార్యక్రమాల సమయంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. పోలీస్ శాఖ,గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులు, మున్సిపల్,సింగరేణి తదితర ప్రభుత్వ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే విధంగా డీజేలు వినియోగించడాన్ని పూర్తిగా నిషేధించినట్లు సీపీ స్పష్టం చేశారు. నిమజ్జనోత్సవం సందర్భంగా పోలీసుల సూచనలు, నిబంధనలను గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులు, భక్తులు తప్పనిసరిగా పాటించాలని కోరారు. గణపతి శోభాయాత్ర, నిమజ్జన కార్యక్రమాలను మత సామరస్యానికి ప్రతీకగా,శాంతియుత వాతావరణంలో నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ పోలీస్ శాఖకు సహకరించాలని సీపీ అంబర్ కిషోర్ ఝా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ అరుణశ్రీ,గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్,గోదావరిఖని వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, సింగరేణి, మున్సిపల్ శాఖల అధికారులు,ఇతర ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కోయ నృత్యంతో అలరించిన కళాకారులు

**- ఆటో యూనియన్ ఆధ్వర్యంలో వినాయక నవరాత్రుల్లో ప్రత్యేక కార్యక్రమం**

**- కళాకారులతో కలిసి చిందేసిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**



**వేములవాడ, సెప్టెంబర్ 23 (జనంసాక్షి):** వేములవాడ పట్టణంలో జరుగుతున్న వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన ఆదివాసీ సంప్రదాయ 'కొమ్ము కోయ' నృత్య ప్రదర్శన భక్తులను, పట్టణ ప్రజలను విశేషంగా ఆకట్టుకుంది. వేములవాడ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఈ ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలం కోయరంగాపురం గ్రామానికి చెందిన గిరిజన కళాకారులు తమ సంప్రదాయ వేషధారణ, నెమలి పింఛాలు, ఎద్దు కొమ్ముల కిరీటాలు ధరించి చేసిన నృత్య విన్యాసాలు చూపరులను కట్టిపడేశాయి. డోలు దరువులకు అనుగుణంగా వారు లయబద్ధంగా అడుగులు వేస్తూ పట్టణ పురవీధుల్లో ఉత్సాహం నింపారు. ఈ వేడుకల్లో ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కళాకారుల ఉత్సాహాన్ని చూసిన ఆయన, స్వయంగా వారితో కలిసి సంప్రదాయ నృత్యంలో పాల్గొని సందడి చేశారు. అనంతరం కళాకారులను శాలువాతో సత్కరించి అభినందించారు. అంతరించిపోతున్న గిరిజన సంస్కృతి, కళలను కాపాడు కోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని, ఇలాంటి ప్రదర్శనలు సంస్కృతిని భావితరాలకు పరిచయం చేస్తాయని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ఆటో యూనియన్ అధ్యక్షులు సంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, ఆటో యూనియన్ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పేద కుటుంబానికి కొండూరి రవీందర్ రావు ఆర్థిక సాయం

**మృతుడి కుటుంబాన్ని పరామర్శించి రూ.5 వేల ఆర్థిక సహాయం**



**గంభీరావుపేట, సెప్టెంబర్ 23 (జనంసాక్షి):** గంభీరావుపేట మండలం దమ్మన్నపేట గ్రామానికి చెందిన పోయిలపాక సాయిలు ఇటీవల మృతి చెందారు. మృతుడి కుటుంబం నిరుపేద కుటుంబం కావడంతో మాజీ సీడీసీసీబీ చైర్మన్ కొండూరి రవీందర్ రావు కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా తనవంతు సహాయంగా రూ.5,000 ఆర్థిక సాయం అందజేశారు. కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని ఆయన భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దుంపల చంద్రశేఖర్ రెడ్డి, ఉపసర్పంచ్ షేక్ హమీద్ పాషా, వార్డు సభ్యులు, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు హనుమంత్ రెడ్డి, వేణుగోపాల చారి, సీనియర్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సంచలనం సృష్టించిన యువతి హత్య కేసులో..

**- నిందితులకు కఠిన శిక్ష పడేలా పకడ్బందీ దర్యాప్తు..**

**- రామగుండం సీపీ అంబర్ కిషోర్ ఝా..**

**- మృతురాలి నివాసాన్ని సందర్శించిన సీపీ..**

**- దర్యాప్తు అధికారులకు కీలక సూచనలు చేసిన పోలీస్ కమిషనర్..**



**గోదావరిఖని, జనంసాక్షి :** గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో సంచలనం సృష్టించిన యువతి హత్య కేసును గోదావరిఖని వన్‌టౌన్ పోలీసులు ఛేదించి, నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ కేసు అత్యంత ప్రాధాన్యత కలిగిన సున్నితమైన కేసు కావడంతో రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్,గోదావరిఖని వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డితో కలిసి మృతురాలు అక్షితరాణి నివాసాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా కేసు దర్యాప్తు పురోగతి, నేరానికి సంబంధించిన వివరాలు,నేరం జరిగిన తీరు తదితర అంశాలను పోలీసు అధికారులను అడిగి తెలుసుకున్న సీపీ, దర్యాప్తు అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. నిందితులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు,కేసులో తుది న్యాయస్థాన తీర్పు వచ్చే వరకు దర్యాప్తు, ప్రాసిక్యూషన్ ప్రక్రియను సమర్థవంతంగా కొనసాగించాలని సీపీ ఆదేశించారు. దర్యాప్తులో ఎలాంటి లోపాలు,అలసత్వం,నిర్లక్ష్యానికి తావులేకుండా ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. కేసులోని ప్రతి సాంకేతిక, న్యాయపరమైన అంశాన్ని పరిగణనలోకి తీసుకుని శాస్త్రీయ ఆధారాలతో దర్యాప్తును పూర్తి చేయాలని,ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబొరేటరీ (ఫీూ) నివేదికలు, ఇతర శాస్త్రీయ ఆధారాలను సక్రమంగా సేకరించి, కేసు దర్యాప్తులో సమర్థవంతంగా వినియోగించాలని సూచించారు. నిందితులకు న్యాయస్థానంలో కఠిన శిక్ష పడేలా కేసును పటిష్టమైన ఆధారాలతో ముందుకు తీసుకెళ్లాలని,దర్యాప్తు, ప్రాసిక్యూషన్‌లో సమన్వయంతో పనిచేయాలని ఏసీపీ, ఇన్స్పెక్టర్ లను సీపీ అంబర్ కిషోర్ ఝా ఆదేశించారు.

# గణేష్ నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ

**◆గణేష్ మండపాలను సందర్శించి నిర్వహణతో మాట్లాడిన ఎస్పీ**

**◆టెక్రియల్ చెరువు నిమజ్జన ప్రాంతాన్ని పరిశీలించిన అధికారులు సూచనలు**

**కామారెడ్డి, జిల్లా ప్రతినిధిసెప్టెంబర్ 23 (జనంసాక్షి)**



గణేష్ నిమజ్జన కార్యక్రమాలను ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహించేందుకు చేపట్టిన ఏర్పాట్లను కామారెడ్డి జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, ఐపీఎస్ బుధవారం పరిశీలించారు. కామారెడ్డి పట్టణంలోని కల్కి గణేష్ మండలి, ఏకదంత గణేష్ మండలి, శివసేన గణేష్ మండలి, పాన్ చౌరస్తాలోని బాల గణేష్ మండపాలను సందర్శించి గణనాథుడిని దర్శించుకున్నారు.



ఈ సందర్భంగా మండపాల వద్ద భద్రతా ఏర్పాట్లు, భక్తుల రద్దీ, నిమజ్జనానికి విగ్రహాలను తరలించే విధానం తదితర అంశాలను పరిశీలించారు. గణేష్ ఉత్సవ నిర్వాహకులతో మాట్లాడి నిమజ్జన ఏర్పాట్లపై వివరాలు తెలుసుకున్నారు. నిమజ్జన ఊరేగింపు సమయంలో భక్తులు, నిర్వాహకులు అప్రమత్తంగా ఉండాలని, పోలీసుల సూచనలు పాటిస్తూ ప్రశాంతంగా కార్యక్రమాన్ని నిర్వహించాలని సూచించారు.

**చిన్నారులతో ఆప్యాయంగా ఎస్పీ**

మండపాల సందర్శన సందర్భంగా అక్కడ ఉన్న చిన్నారులతో ఎస్పీ రాజేష్ చంద్ర ఆప్యాయంగా ముచ్చటించారు. వారితో సెల్ఫీలు, ఫొటోలు దిగారు. గణేష్ వేడుకలను ఆనందంగా జరుపుకుంటూనే భద్రతా నిబంధనలు పాటించాలని చిన్నారులకు సూచించారు.

**టెక్రియాల్ చెరువు నిమజ్జన ప్రాంతం పరిశీలన**

అనంతరం దేవునిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని టెక్రియాల్ చెరువు నిమజ్జన ప్రాంతాన్ని ఎస్పీ పరిశీలించారు. నిమజ్జనం సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా, ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. నిమజ్జన ప్రాంతంలో బందోబస్తు, ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్, ప్రజల భద్రత, గజ ఈతగాళ్ల అందుబాటు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.

ఈ సందర్భంగా కామారెడ్డి డీఎస్పీ ఎస్. మధుసూదన్, టౌన్ ఎస్‌హెచ్‌ఓ బి. నరహరి, రూరల్ సీఐ శ్రీధర్, దేవునిపల్లి ఎస్ఐ రంజిత్‌తో పాటు పోలీసు సిబ్బంది, గణేష్ ఉత్సవ నిర్వాహకులు పాల్గొన్నారు. గణేష్ నిమజ్జన కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో జరిగేలా ఉత్సవ కమిటీలు, భక్తులు పోలీసులకు సహకరించాలని ఎస్పీ కోరారు.






# ఇన్నర్ వీల్ క్లబ్ ఆధ్వర్యంలో కంటి వైద్య శిబిరం

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 23 జనంసాక్షి:** ఇన్నర్‌వీల్ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ ఆధ్వర్యంలో బుధవారం ఉదయం నగరంలోని నిర్మల హృదయ కాన్వెంట్ స్కూల్‌లో విద్యార్థులకు ఉచిత కంటి వైద్య పరీక్షల శిబిరాన్ని నిర్వహించారు. విద్యార్థుల కంటి ఆరోగ్యంపై అవగాహన కల్పించడంతో పాటు, కంటి సమస్యలను ప్రారంభ దశలోనే గుర్తించి తగిన వైద్య సూచనలు అందించాలనే ఉద్దేశంతో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. శిబిరంలో ప్రముఖ నేత్ర వైద్య నిపుణులు డాక్టర్ ప్రజ్ఞ, డాక్టర్ వనిత, డాక్టర్ మంజుల విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించారు. కంటి చూపులో సమస్యలు, దృష్టి లోపాలు తదితర అంశాలను పరిశీలించి అవసరమైన వారికి తగిన వైద్య సలహాలు అందించారు. విద్యార్థులు చిన్న వయస్సు నుంచే కంటి ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని వైద్యులు సూచించారు. ఈ సందర్భంగా ఇన్నర్‌వీల్ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ అధ్యక్షురాలు సులక్షణ మాట్లాడుతూ విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా ఇలాంటి వైద్య శిబిరాలను నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. విద్యార్థుల కంటి ఆరోగ్యంపై తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కూడా ప్రత్యేక శ్రద్ధ చూపాలని తెలిపారు. సమాజ సేవలో భాగంగా భవిష్యత్తులోనూ మరిన్ని ఆరోగ్య కార్యక్రమాలు చేపడతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్నర్‌వీల్ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ ట్రెజరర్ వైశాలి సుబేదార్, పోల మీరా, సప్నా అత్రేజా, కల్పనా జవార్, జయశ్రీ, కవితా అగర్వాల్, ఇన్నర్‌వీల్ క్లబ్ ఇందూర్ అధ్యక్షురాలు డాక్టర్ మానస ఉపాధ్యాయులు ,విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కొండాపూర్‌లో సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ

## వైద్య ఖర్చులకు ఆర్థిక భరోసా.. లబ్ధిదారులకు చెక్కుల అందజేత

**సిరికొండ, సెప్టెంబర్ 23 (జనంసాక్షి ):**



సిరికొండ మండలం కొండాపూర్ గ్రామంలో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన చెక్కులను బుధవారం లబ్ధిదారులకు పంపిణీ చేశారు. గ్రామ సర్పంచ్ మానస శ్రీధర్, ఉపసర్పంచ్ రాజేశ్వర్ గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షుడు ఆకుల జగన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డోన్పల్లి రాధాకు రూ. 48,500, ఆలకుంట పరమాలకు రూ. 8,000, ముక్కెర సాయిలుకు రూ. 19,500, మండే ఆశన్నకు రూ. 25,000 విలువైన సీఎం సహాయ నిధి చెక్కులను అందజేశారు. అనారోగ్యంతో వైద్య ఖర్చులు భరించేందుకు ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు సీఎం సహాయ నిధి ద్వారా అందుతున్న ఆర్థిక సాయం కొంత మేరకు భరోసా కల్పిస్తుందని నాయకులు పేర్కొన్నారు. అనంతరం లబ్ధిదారులు తమకు ఆర్థిక సాయం అందేలా సహకరించిన నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డికి, డీసీసీ ప్రధాన కార్యదర్శి వెల్మ భాస్కర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నల్ల బుచ్చన్న, వాడే శేఖర్ గౌడ్, ఫారూఖ్ రహీమ్, చంద్ర గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# వడ్ల కొనుగోలుకు సహకార సంఘాలు ముందస్తు చర్యలు తీసుకోవాలి

## జిల్లా సహకార సంఘం అధికారి శ్రీనివాస్ రావు

**బోధన్, సెప్టెంబర్ 23 ( జనంసాక్షి ) :**



రానున్న సీజన్లో వడ్ల కొనుగోలుకు సహకార సంఘాలు ముందస్తు చర్యలు తీసుకోవాలని జిల్లా సహకార సంఘం అధికారి శ్రీనివాస్ రావు ఆదేశించారు. బుధవారం బోధన్ లో డివిజన్ స్థాయి వారి ధాన్యం కొనుగోలు సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. మాట్లాడుతూ, వడ్ల కొనుగోలుకై సహకార సంఘాలు ముందస్తుగా అన్ని రకాల ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. హమాలీ కొరత లేకుండా ముందుగానే ఏర్పాట్లు చేసుకోవాలని, టాబ్ ఎంట్రీలో జాప్యం జరగకుండా త్వరిత గతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశం లో బోధన్ క్లస్టర్ అధికారి సాయికుమార్ గౌడ్, నవీపేట్ క్లస్టర్ అధికారి రమావతి, రుద్రూర్ క్లస్టర్ ఆఫీసర్లు, బోధన్, సాలూర మండల వ్యవసాయ అధికారులు, సంతోష్ కుమార్ , శ్వేత , బోధన్ డివిజన్ ఏ డి ఏ శ్రీనివాస్, రియాజ్, అరుణ కుమార్, అలీ, డివిజన్ స్థాయి కార్యదర్శులు, పిపిసి ఇంచార్జులు, టాబ్ ఎంట్రీ ఆపరేటర్ లు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య గణేష్ మండలి ఆధ్వర్యంలో లడ్డు వేలం పాట

**పిట్లం సెప్టెంబర్ 23(జనంసాక్షి)**



వినాయక చవితి సందర్భంగా తొమ్మిది రోజులు పాటు పూజలు అందుకున్న గణనాథుడు మంగళవారం రోజున నిమజ్జనానికి బయలుదేరాడు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని ఆర్యవైశ్య గణేష్ మండలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుడిని శోభాయాత్ర ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య మహిళా సభ్యులు చేసిన సాంప్రదాయ నృత్యాలు ఎంతగానో అలరించాయి. అనంతరం విఘ్నేశ్వరుని వద్ద తొమ్మిది రోజులపాటు పూజలు అందుకున్న మహా లడ్డు ప్రసాదాన్ని వేలం పాట వేశారు. హోరా హోరీగా సాగిన వేలం పాటలో పిట్లం మండల కేంద్రానికి చెందిన పత్తి సారిక సంతోష్ గుప్తా (కాస్లాబాద్) స్వామివారి లడ్డు మహా ప్రసాదాన్ని 1,11,111లకు దక్కించుకున్నారు. స్వామి వారి వద్ద చివరి రోజు సేపు ప్రసాదాన్ని గంగ శ్రీనివాస్ గుప్తా దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య గణేష్ మండలి సభ్యులు, ఆర్యవైశ్య మండలి సభ్యులు, మహిళా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అధ్యాపకులకు విద్యార్థులకు ముఖ గుర్తింపు

# హాజరు ఇంటర్ విద్య అధికారి రవికుమార్ వెల్లడి

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 23 జనంసాక్షి:** బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ కమిషనర్ ఆదేశానుసారం ప్రతి ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని అధ్యాపకులకు, విద్యార్థులకు ఇకనుండి ఖచ్చితంగా ఫేస్ రికగ్నిషన్ అటెండెన్స్ ముఖ గుర్తింపు హాజరు (ఎఫ్. ఆర్. ఎస్) అమలు చేయడం జరుగుతుందని జిల్లా ఇంటర్ విద్య అధికారి తిరుమలపుడి రవికుమార్ తెలియజేశారు. ఉదయం తోమ్మిదిన్నరకు, సాయంత్రం నాలుగు గంటలకు అధ్యాపకులు, విద్యార్థులు ముఖ గుర్తింపు హాజరు వేయాల్సి ఉంటుందని అన్నారు. బుధవారం మధ్యాహ్నం ఇంటర్ విద్య కార్యాలయంలో జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్ ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఇంటర్ విద్య అధికారి మాట్లాడుతూ కళాశాలలో చేరిన ప్రతి విద్యార్థిని, విద్యార్థుల అటెండెన్స్ ఫేస్ రిజిస్ట్రేషన్ చేసిన తర్వాత ప్రతిరోజు ఫేస్ రికగ్నిషన్ అటెండెన్స్ తీసుకోవాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. అలాగే అధ్యాపకులకు తప్పనిసరిగా ఈ నియమాన్ని ఇదివరకు అమలు చేయడం జరిగిందని, ప్రస్తుతం మరింత కఠినంగా వ్యవహరిస్తామని స్పష్టం చేశారు. కళాశాలలు ప్రారంభమై నాలుగు నెలలు కావస్తున్నందున ప్రతి కళాశాలలో ఇది వరకే రెండు యూనిట్ టెస్ట్ లు పూర్తి చేయడం జరిగిందని, మూడవ యూనిట్ టెస్ట్ నిర్వహించడంతో పాటు అర్ధ వార్షిక పరీక్షలకు విద్యార్థులను సన్నద్ధం చేయాలని ప్రిన్సిపల్ లను ఆదేశించారు. కళాశాలలలో అన్ని రికార్డులను ఫైళ్లను క్రమ పద్ధతిలో నిర్వహించాలని ప్రిన్సిపాల్ ను ఆదేశించారు. చదువులో వెనుకబడిన విద్యార్థినీ, విద్యార్థులను అధ్యాపకులు గుర్తించి వారిని కనీసం పాస్ మార్కుల కోసమైనా సిద్ధంగా ఉండేట్టు ప్రిన్సిపాల్ అధ్యాపకులకు తగిన సూచనలు చేయాలని ఇంటర్ విద్యా అధికారి ఆదేశించారు. అలాగే ఈనెల 26వ తేదీ వరకు అన్ని జూనియర్ కళాశాలలో అడ్మిషన్లు చేసుకునేందుకు మరోసారి ఇంటర్ బోర్డు అవకాశం కల్పించిందని తెలియజేశారు. ఇంకా మిగిలిపోయిన విద్యార్థుల అడ్మిషన్లను చేయాలని, ఇతర అన్ని అడ్మిషన్ ల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 26 వ తేదీ వరకు సమయం ఉందని ఆయన స్పష్టం చేశారు. అలాగే ఇప్పటికే అన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రయోగ శాలలు సిద్ధంగా ఉన్నాయని, తరగతులప్రారంభించేందకు ప్రయోగశాలలను సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. ప్రయోగశాలల సమస్యలు పరిష్కరించి అవసరమైన సామాగ్రిని కొనుగోలు చేయాలని ప్రిన్సిపాల్ లను ఆదేశించారు. దీనికోసం అవసరమైన కళాశాలల ప్రిన్సిపాల్ లు తమ ప్రతిపాదనలు జిల్లా ఇంటర్ విద్యా కార్యాలయానికి పంపాలని సూచించారు. ఇంకా "యుడైస్" పూర్తికాని విద్యార్థుల సమస్యలు పరిష్కరించి పూర్తి చేయాలని ప్రిన్సిపాల్ లను ఆదేశించారు.



# అల్లీపూర్‌లో ఘనంగా వినాయక నిమజ్జనం

**మంగళహారతులతో భక్తిశ్రద్ధల మధ్య గణనాథుడికి వీడ్కోలు**



రాయికల్ సెప్టెంబర్ 23 జనంసాక్షి :
రాయికల్ మండలం లోని అల్లిపూర్ గ్రామంలో ఎంబారి వాడ మున్నూరు కాపు సంఘ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన వినాయకునికి ఘనంగా భక్తి శ్రద్ధలతో 9 రోజులు వినాయకునికి నిత్య పూజలు నిర్వహించిన అనంతరం, బుధవారం రోజున నిమజ్జన వేడుకలు గ్రామ సర్పంచ్ ఎంబారి గౌతమి వెంకటేష్ కుల సంఘ పెద్దలు ఎంబారి రాజేందర్, శ్రీకాంత్, రాజన్న, గంగన్న మరియు సంఘ సభ్యులు అందరు మహిళామనులు, మంగళహారతులతో నడుచుకుంటూ మరియు కళా నాట్య బృందం చిరుతలు వేసుకుంటూ, ప్రతి ఇంట సుఖసంతోషాలు ఆ బొజ్జ గణపయ్య నింపాలని వేడుకొని, మళ్ళీ వచ్చే సంవత్సరానికి కుడా ఆ గణపయ్య సంతోషంగా రావాలని సంఘ సభ్యులు మనసారా కోరుకొని అల్లీపూర్ కొనమ్మ చెరువులో వినాయకుని నిమజ్జనం చేశారు.

## వినాయక నిమజ్జన ఏర్పాట్లు పూర్తి

**నిమజ్జన క్రేన్లను ప్రారంభించిన మున్సిపల్ ఛైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్**

కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 23 (జనంసాక్షి)
వినాయక చవితి నిమజ్జన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు కామారెడ్డి మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఏర్పాట్లు ముమ్మరం చేశారు. ఇందులో భాగంగా



నిమజ్జనం కోసం ఏర్పాటు చేసిన క్రేన్లను మున్సిపల్ ఛైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ బుధవారం కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఛైర్‌పర్సన్ మాట్లాడుతూ నిమజ్జనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా, సురక్షితంగా జరిగేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. భక్తుల రద్దీకి అనుగుణంగా భద్రత, పారిశుద్ధ్యం, తాగునీరు తదితర సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. నిమజ్జన సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా అధికారులు, మున్సిపల్ సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఛైర్‌పర్సన్ కాసార్ల గోదావరి, మున్సిపల్ కమిషనర్ పర్వతాలు, డీఈ హన్మంత్‌రావు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ అండర్-23 క్రికెట్ జట్టుకు ఎంపికైన రాహుల్ యాదవ్‌కు ఘన సన్మానం..

కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 23 (జనం సాక్షి)
తెలంగాణ స్టేట్ అండర్-23 క్రికెట్ జట్టుకు ఎంపికైన దంగర రాహుల్ యాదవ్‌ను టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రాహుల్ యాదవ్‌ను శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు.
ఈ సందర్భంగా గడ్డం చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ స్టేట్ అండర్-23 క్రికెట్ జట్టుకు రాహుల్ యాదవ్ ఎంపిక కావడం అభినందనీయమన్నారు. రాబోయే రోజుల్లో మరింత కష్టపడి ఆడి జాతీయ స్థాయి జట్టుకు ఎంపిక కావాలని ఆకాంక్షించారు. క్రీడా రంగంలో ఉన్నత స్థాయికి ఎదిగి తెలంగాణకు, కామారెడ్డి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. యువత క్రీడల్లో రాణించేందుకు క్రమశిక్షణ, పట్టుదల, నిరంతర సాధన ఎంతో అవసరమని తెలిపారు. రాహుల్ యాదవ్ తన ప్రతిభను మరింతగా మెరుగుపరుచుకుని భవిష్యత్‌లో ఉన్నత స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు.
ఈ కార్యక్రమంలో క్రికెట్ టీం కెప్టెన్ పృథ్వీరాజ్, కార్తీక్, నరేష్, నవీన్, మనోహర్ యాదవ్, రావుల్ యాదవ్, సాయి పవన్, సంపత్, అబ్దుల్ మాలిక్, ప్రశాంత్, రాజ్‌కుమార్, చందు, స్నితిక తదితరులు పాల్గొన్నారు.





# మండల అధ్యక్షుడికి ప్రత్యేక గౌరవం ఇవ్వాలి

**మాజీ మార్కెట్ డైరెక్టర్ పెద్దిరెడ్డి లక్ష్మణ్**

మల్లాపూర్ సెప్టెంబర్23(జనంసాక్షి)
మండల కేంద్రంలోని బిఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ మార్కెట్ డైరెక్టర్ పెద్దిరెడ్డి లక్ష్మణ్ మాట్లాడుతూ మా దళిత సామాజిక వర్గానికి చెందిన సోదరుడు మాట్లా సోమయ్య కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్ష పదవి ఇవ్వడం సంతోషకరము.అయితే కాంగ్రెస్ పార్టీ మండల కార్యాలయంలో మండల అధ్యక్షుడికి కుర్చీ వేయకుండా, మరో బడా నాయకుడికి పెద్ద కుర్చీ ఏర్పాటు చేయడం బాధాకరమైన విషయమని ఆయన పేర్కొన్నారు. మండల అధ్యక్ష పదవిలో ఉన్న మాట్లా సోమయ్య కు తగిన గౌరవం, ప్రాధాన్యత ఇవ్వాల్సిన బాధ్యత పార్టీ నాయకత్వంపై ఉందన్నారు.ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, తమ సోదరుడు మాట్లా సోమయ్య కి ప్రత్యేక కుర్చీ ఏర్పాటు చేసి గౌరవించాలని, అలా చేస్తే తాము కూడా ఎంతో సంతోషిస్తామని పెద్దిరెడ్డి లక్ష్మణ్ అన్నారు. పార్టీ పదవులకు, సామాజిక వర్గాలకు తగిన గౌరవం కల్పిస్తూ అందరినీ సమానంగా గౌరవించాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు.



## ఉపాధ్యాయుల సేవలకు ఘన గౌరవం

కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 23(జనంసాక్షి)
విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేస్తూ, విద్యాభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తున్న ఉపాధ్యాయుల సేవలను గౌరవించడం సమాజ బాధ్యత అని జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు, కామారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ అన్నారు. బిచ్కుంద మండల కేంద్రంలోని జెడ్‌పీహెచ్‌ఎస్ బాలికల పాఠశాలలో బుధవారం ఉత్తమ సేవలు అందిస్తున్న ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు, డీసీసీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ హాజరై ఉత్తమ ఉపాధ్యాయులను శాలువాలతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులలో జ్ఞానం, క్రమశిక్షణ, నైతిక విలువలను పెంపొందించడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమన్నారు. ఉత్తమ బోధనతో పాటు అంకితభావంతో పనిచేస్తున్న ఉపాధ్యాయులను ప్రోత్సహించడం ద్వారా విద్యారంగంలో మరింత అభివృద్ధి సాధించవచ్చని పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే ఉపాధ్యాయుల సేవలను సమాజం ఎల్లప్పుడూ గుర్తించి గౌరవించాలని అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్

సైదాపూర్ సెప్టెంబర్ 23(జనంసాక్షి)
మండల కేంద్రంలోని ప్రసిద్ధ బతుకమ్మ బండ వద్ద వి.బి.జి. రాంజీ నిధులు రూ. 20 లక్షలతో మంజూరైన నూతన సీసీ రోడ్డు నిర్మాణ పనులను రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా శాఖా మంత్రి పొన్నం ప్రభాకర్ తో కలిసి సైదాపూర్ గ్రామ సర్పంచ్ మునిగంటి స్వప్న - సంతోష్ దంపతులు కొబ్బరికాయ కొట్టి ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ బతుకమ్మ బండ ప్రాంతంలో రోడ్డు లేక ప్రజలు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, ఈ నిధులు మంజూరు చేయించినట్లు వారు తెలిపారు. నాణ్యతా ప్రమాణాలతో త్వరగా పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చాడ కొండల్ రెడ్డి సైదాపూర్ సర్పంచ్ మునిగంటి స్వప్న సంతోష్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు గుండారపు శ్రీనివాస్ స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామ వార్డ్ సభ్యులు, అధికారులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు..



## సింగిల్ విండో డైరెక్టర్ కు సన్మానం

రుద్రంగి సెప్టెంబర్ 23( జనంసాక్షి)
రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండలకేంద్రానికి చెందిన ధర్నా మల్లేశం యాదవ్ ననుగుల సొసైటీ డైరెక్టర్ గా ఎన్నికైన సందర్భంగా యాదవ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా శాలువతో సన్మానించి స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సంఘ సభ్యులు మాట్లాడుతూ...యాదవులు రాజకీయాల్లో వెనకబడి ఉన్నారని గుర్తించి వారిని ముందుకు తీసుకురావాలనే ఉద్దేశంతో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సొసైటీ డైరెక్టర్ గా మల్లేష్ యాదవ్ కు అవకాశం కలిపించినందుకు ధన్యవాదాలు తెలిపారు. నూతనంగా ఎన్నికైనా సొసైటీ డైరెక్టర్ మల్లేశం మాట్లాడుతూ...తను కాంగ్రెస్ పార్టీకి చేసినా సేవలను గుర్తించి సొసైటీ డైరెక్టర్ గా నియమించినందుకు ఎమ్మెల్యే కు ధన్యవాదాలు తెలిపారు. సొసైటీ డైరెక్టర్ గా తన బాధ్యతలు నెరవేరుస్తూ రైతులకు అండగా ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# అదృశ్యమైన యువకుడు శవమైన వైనం

**నాగారం కెనాల్లో మృతదేహం గుర్తింపు కారణాలపై పోలీసుల దర్యాప్తు**

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 23 జనం సాక్షి:
నగరంలోని ఇంద్రపూర్ కాలనీకి చెందిన కందగాలే అశోక్ (పెయింటర్) అదృశ్యమైన కొద్ది రోజులకే మృతదేహంగా కనిపించడం స్థానికంగా విషాదం నింపింది. అశోక్ ఈ నెల 21 నుంచి కనిపించకుండా పోవడంతో ఆయన తల్లి తులసి 5వ టౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసి గాలింపు చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో నగర శివారులోని



నాగారం కెనాల్లో అశోక్ మృతదేహం బుధవారం తేలియాడుతూ కనిపించింది. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని బయటకు తీశారు. అనంతరం పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అశోక్ మృతి ఆత్మహత్యా? లేక ఇతర కారణాలేమైనా ఉన్నాయా? అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. పోస్టుమార్టం నివేదిక, దర్యాప్తులో వెలుగుచూసే అంశాల ఆధారంగా మృతికి గల కారణాలు వెల్లడయ్యే అవకాశం ఉంది.

# ఆహార భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలి..

## పాఠశాలలు, వసతి గృహాల్లో పరిశుభ్రత, సురక్షిత తాగునీటిపై క్రమం తప్పకుండా తనిఖీలు

## చెల్లుబాటు అయ్యే ఈఖాంఎ లైసెన్స్ లేదా రిజిస్ట్రేషన్ తప్పనిసరి: కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 23 (జనంసాక్షి)**
జిల్లాలో ఆహార భద్రత ప్రమాణాల అమలుపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అధికారులను ఆదేశించారు. బుధవారం కామారెడ్డి కలెక్టరేట్ ఛాంబర్‌లో జిల్లా స్థాయి ఆహార భద్రత సలహా మండలి (ఆఒంఅ) సమావేశం కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ జి. విక్రమ్ నిర్వహించిన ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఎస్.వై. గిరితో పాటు వివిధ శాఖల అధికారులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లాలో ఆహార పదార్థాల నాణ్యత, పరిశుభ్రత, ఆహార భద్రత నిబంధనల అమలు, ప్రజలకు సురక్షితమైన ఆహారం అందించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సమీక్షించారు. పాఠశాలలు, వసతి గృహాల్లో పరిశుభ్రమైన వాతావరణం, సురక్షిత తాగునీరు అందుబాటులో ఉండేలా అధికారులు క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. విద్యార్థులకు అందించే ఆహార పదార్థాల నాణ్యత, వంటశాలల పరిశుభ్రత, ఆహార పదార్థాల నిల్వ విధానం, వంటకు ఉపయోగించే నీటి నాణ్యత వంటి అంశాలను ప్రత్యేకంగా పరిశీలించాలని ఆదేశించారు. ఆహార భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.
జిల్లాలోని అన్ని ఫుడ్ బిజినెస్ ఆపరేటర్లు తప్పనిసరిగా చెల్లుబాటు అయ్యే ఈఖాంఎ లైసెన్స్ లేదా రిజిస్ట్రేషన్ కలిగి ఉండాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఆహార భద్రత నిబంధనలు పాటించని వ్యాపార సంస్థలను గుర్తించి, నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఆహార భద్రత తనిఖీలను మరింత విస్తృతం చేసి, నిబంధనల ఉల్లంఘనలను గుర్తించి తగిన చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ఆహార నాణ్యత అత్యంత కీలకమని పేర్కొంటూ, సంబంధిత శాఖల అధికారులు నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి ప్రసన్న, డీపీఓ మురళి తదితర అధికారులు పాల్గొన్నారు.

# గంభీరావుపేట వ్యవసాయ సహకార సంఘం కు కొత్త సారథ్యం: చైర్మన్‌గా వేషాల వెంకటి..

## డైరెక్టర్లుగా 10 మంది ఎన్నిక

## రైతు సంక్షేమమే ధ్యేయంగా సేవలందిస్తా: వేషాల వెంకటి



**గంభీరావుపేట, సెప్టెంబర్ 23 (జనం సాక్షి);**
గంభీరావుపేట వ్యవసాయ సహకార సంఘం (వ్యవసాయ సహకార సంఘం) చైర్మన్‌గా వేషాల వెంకటి ఎన్నికయ్యారు. డైరెక్టర్లుగా భూమక్క బలరాములు, మోతే రమేష్, కుంత సతయ్య, బోల్గం బాలరాజుగౌడ్, దండవేణి అఖిల, ముచ్చా ఆనందం, చెరుకూరి మహేష్, అజ్మీరా భాస్కర్, దోసల యదమ్మ, ముత్యాల మల్లారెడ్డి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా చైర్మన్ వేషాల వెంకటి మాట్లాడుతూ రైతు కుటుంబం నుంచి వచ్చిన తనకు వ్యవసాయ సహకార సంఘం చైర్మన్‌గా అవకాశం కల్పించిన జిల్లా ఇన్‌చార్జి కేకే మహేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కటకం మృత్యుంజయం, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, మంత్రులు పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరరావు, శ్రీధర్‌బాబు, అజ్మతుల్లా, సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. రైతులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. డైరెక్టర్లు, రైతులను కలుపుకొని సంఘాన్ని మరింత అభివృద్ధి చేస్తానని, వ్యవసాయ సహకార సంఘాన్ని లాభాల బాటలో నడిపించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు హర్ష హనుమాన్లు, హమీద్, బోయినగారి లింగం, ఎర్ర నరసయ్య, గంధపు శంకర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యదర్శి రాజిరెడ్డి తో పాటు సహకార సంఘ సభ్యులు తదితరులు ఉన్నారు.

# భజనలతో ఘనంగా వినాయక నిమజ్జనం..

## స్వర్ణకార జాగృతి ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో వేడుకలు..

**గంభీరావుపేట, సెప్టెంబర్ 23 జనం సాక్షి;**
రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో స్వర్ణకార జాగృతి ఆధ్వర్యంలో వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ప్రత్యేకంగా భజనలు చేస్తూ ప్రశాంత వాతావరణంలో వినాయకుడిని నిమజ్జనానికి తరలించారు. భక్తులు భజనల్లో పాల్గొని స్వామివారిని స్మరిస్తూ నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎలాంటి హంగూ ఆర్భాటాలు లేకుండా కేవలం భజనలతోనే నిమజ్జనం నిర్వహించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.





# వినాయక నిమజ్జనానికి పటిష్ట బందోబస్తు..

## స్థల పరిశీలన చేసిన సీఐ వెంకటేష్, ఎస్ఐ శ్రీకాంత్

**గంభీరావుపేట, సెప్టెంబర్ 23 జనం సాక్షి;**
రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో వినాయక నిమజ్జన కార్యక్రమాల నేపథ్యంలో పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటుకు చర్యలు చేపట్టారు. మండల కేంద్రంలోని ఆలుమగల చెరువు వద్ద నిమజ్జన ఏర్పాట్లను సీఐ వెంకటేష్, ఎస్ఐ శ్రీకాంత్ పరిశీలించారు. నిమజ్జన సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. వినాయక మండపాల నిర్వాహకులు పోలీసులకు సహకరిస్తూ ప్రశాంత వాతావరణంలో నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించాలని కోరారు. నిమజ్జనానికి వచ్చే భక్తులు, ప్రజల భద్రతకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ మల్లుగారి నర్సాగౌడ్, వార్డు సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుడు ప్రశాంత్ ఆత్మహత్య యత్నానికి కారణమైన అధికారులపై చర్యలు తీసుకోవాలి:యూఎస్పీసి జిల్లా కమిటీ

**జగిత్యాల సెప్టెంబర్ 23 (జనంసాక్షి)**
జగిత్యాల జిల్లా బుధవారం రోజు జిల్లా పరిపాలన అధికారి కి యూఎస్పీసి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఉపాధ్యాయుడు ప్రశాంత్ మానసిక వేదనకు గురి చేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలని వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో భాగంగా నిన్న అనగా తేది 22 సెప్టెంబర్ 2026,మంగళవారం రోజున బి. ప్రశాంత్, ఎస్ జి టీ ఇంచార్జి మం. ప. ప్రా. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాఠశాల మౌలిక సదుపాయాలు, ఉపాధ్యాయుల డెప్యూటేషన్, మరి ఎఫ్ యల్ ఎన్ లో గల సమస్యలపై గురించి ఎన్ని సార్లు విన్నవించిన నిర్లక్ష్యంగా వ్యవహరించిన మండల విద్యాధికారి కారణంగా తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొని పాఠశాల సముదాయ సమావేశం సమయంలోనే ఆత్మహత్య యత్నానికి ప్రయత్నించడం జరిగింది. పై ఘటనపై పూర్తిస్థాయి విచారణ జరిపించి బాద్యులపై శాఖ పరమైన చర్యలు తీసుకోగలరని తమరికి ప్రాతినిధ్యం చేయడం జరిగింది. కార్యక్రమం లో తిరుకోవెల శ్యామ్ సుందర్, భోగ రమేష్, కొక్కుల రాంచంద్రం, ఎడ్ల గోవర్ధన్, అంబటి భూమేశ్వర్ లు పాల్గొన్నారు.

# ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

## కలెక్టర్ బి. సత్య ప్రసాద్



**జగిత్యాల బ్యూరో సెప్టెంబర్–23 (జనంసాక్షి)**
ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ నెల 27న జగిత్యాల జిల్లాలోని రాయికల్ గ్రామం, మండలంలోని శ్రీ చెన్నకేశవనాథ ఆలయం (త్రికూటాలయం)లో వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 27న ప్రపంచవ్యాప్తంగా ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారని తెలిపారు. పర్యాటక రంగం ప్రాధాన్యత, ఆర్థిక అభివృద్ధి, ఉపాధి కల్పన, సాంస్కృతిక మార్పిడి, సుస్థిర అభివృద్ధిలో పర్యాటక రంగం పోషించే కీలక పాత్రపై ప్రజల్లో అవగాహన కల్పించడం ఈ దినోత్సవం ప్రధాన ఉద్దేశ్యమని పేర్కొన్నారు. 2026 సంవత్సరానికి "డిజిటల్ అజెండా మరియు కృత్రిమ మేధస్సుతో పర్యాటక రంగం పునర్‌రూపకల్పన" అనే థీమ్‌ను నిర్ణయించినట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో జిల్లాలోని పర్యాటక ప్రదేశాల ప్రాధాన్యతను ప్రజలకు తెలియజేస్తూ, పర్యాటక రంగాన్ని ప్రోత్సహించే విధంగా వివిధ కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ప్రపంచ పర్యాటక దినోత్సవ నిర్వహణపై ఈ నెల 9న రాష్ట్ర ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో నిర్వహించిన వర్చువల్ సమావేశంలో తాను పాల్గొన్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా జగిత్యాల జిల్లాలో ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకలను రాయికల్‌లోని శ్రీ చెన్నకేశవనాథ ఆలయం (త్రికూటాలయం)లో నిర్వహించాలని నిర్ణయించినట్లు పేర్కొన్నారు. జిల్లాలోని చారిత్రక, ఆధ్యాత్మిక, సాంస్కృతిక, పర్యాటక ప్రాధాన్యత కలిగిన ప్రాంతాల విశిష్టతను ప్రజలకు తెలియజేస్తూ పర్యాటక రంగ అభివృద్ధికి అవసరమైన కార్యక్రమాలను సమన్వయంతో నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఈ ప్రకటనలో పేర్కొన్నారు.

# బాధిత కుటుంబానికిపోస్టల్ శాఖ ఆధ్వర్యంలో రూ 15 లక్షల ఆర్థిక సహాయం

**బోధన్, సెప్టెంబర్ 23 ( జనంసాక్షి ) :**
సాలూర మండలంలోని ఖాజాపూర్ గ్రామానికి చెందిన శేరె.నాగనాథ్ ఖాజాపూర్ బ్రాంచ్ పోస్ట్ ఆఫీస్ నందు సంవత్సరానికి 755 తో పోస్టల్ శాఖవారు అందించే గాగ్ పాలసీ గాగ్ పాలసీ దురదృష్టవశాత్తు రోడ్డు ప్రమాదంలో మరణించడంతో నామిని శేరె. రుక్మిణి బాయి (తల్లి)కి తపాలా శాఖ నిజామాబాద్ డివిజన్ సీనియర్ సూపరింటెండెంట్ కె. జనార్థాన రెడ్డి 15 లక్షల ప్రమాద బీమా చెక్కును బుధవారం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇలాంటి తక్కువ ప్రీమియం కలిగిన పాలసీలు, పిఎల్ఐ, ఆర్పే?ఎల్ పోస్ట్ ఆఫీస్ సర్వీసులు గ్రామ ప్రజలు ఎక్కువ మొత్తంలో వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఖాజాపూర్ సర్పంచ్ చింతం నాగయ్య, ఉప సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి శైలజ, పిపిబి నిజామాబాద్ బ్రాంచ్ సీనియల్ మేనెజర్ ఎస్. కళ్యాణ్, మేనెజర్, ఎం.రాజేందర్, బోధన్ సబ్ డివిజన్ పోస్టల్ ఇన్స్పెక్టర్. ప్రకాశ్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# ధాన్యం కొనుగోళ్లకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

- ఎస్.ఐ.ఆర్ ప్రక్రియకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి
- అధికారులతో సమీక్షలో కలెక్టర్ భవేష్ మిశ్రా
- ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని ఆదేశం



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 23 జనంసాక్షి:**
ఖరీఫ్ సీజన్ ధాన్యం కొనుగోళ్ల కోసం క్షేత్రస్థాయిలో అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని కలెక్టర్ భవేష్ మిశ్రా ఆదేశించారు. అక్టోబర్ 1వ తేదీ నుండి జిల్లాలో కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం సేకరణకు శ్రీకారం చుడతామని అన్నారు. ఈ నేపథ్యంలో ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా, అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం కాన్ఫరెన్స్ హాల్ లో బుధవారం వివిధ శాఖల జిల్లా అధికారులతో కలిసి కలెక్టర్ అన్ని మండలాల తహసీల్దార్లు ఎంపీడీఓలతో కీలక అంశాలపై సమీక్ష జరిపారు. ధాన్యం అమ్మకాల విషయంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తుగానే పకడ్బందీ కార్యాచరణతో సన్నద్ధం కావాలని అన్నారు. కొనుగోలు కేంద్రాలలో సదుపాయాల కల్పనతో పాటు, రైతుల నుంచి సేకరించిన ధాన్యాన్ని నిల్వ చేసేందుకు గుర్తించిన గిడ్డంగులు, ఫంక్షన్ హాళ్లు, ఆయా ప్రదేశాలను క్షేత్రస్థాయిలో సందర్శించాలని ఆదేశించారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ నిర్ణీత గడువు కంటే ముందే పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. నిబంధనలకు అనుగుణంగా విధులు నిర్వర్తించని వారిపై చర్యలు తప్పవని అన్నారు. మ్యాపింగ్ కాని వారికి, పేర్లు ఇతర వివరాలలో వ్యత్యాసం ఉన్న వారికి ఇంకనూ నోటీసులు జారీ చేయకపోతే తక్షణమే అందించాలని, నోటీసులు ఇచ్చిన వారి హియరింగ్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. భూభారతి పెండింగ్ దరఖాస్తుల ప్రగతిని మండలాల వారీగా సమీక్షించిన కలెక్టర్, వచ్చే వారం నాటికి ఏ ఒక్క అర్జీ కూడా పెండింగ్ లో ఉండకుండా అన్నింటినీ పరిష్కరించాలని గడువు విధించారు. తహసిల్దార్, ఆర్డీఓ లాగిన్లలోని అన్ని మాడ్యుల్స్ కు సంబంధించిన దరఖాస్తులను నిశితంగా పరిశీలిస్తూ, భూభారతి నిబంధనల మేరకు పరిష్కరించాలని సూచించారు. హౌసింగ్ శాఖ పనితీరును సమీక్షిస్తూ, మొదటి విడతలో మంజూరు చేసిన ఇందిరమ్మ పెండింగ్ ఇళ్ళ నిర్మాణాలు యుద్ధప్రాతిపదికన పూర్తి చేసేలా లబ్దిదారులను ప్రోత్సహించాలని అన్నారు. రెండవ విడత మంజూరీలను వేగవంతం చేయాలని సూచించారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళ కేటాయింపు ఈ నెలాఖరు నాటికి పూర్తి కావాలని అన్నారు. 8274 డబుల్ బెడ్ రూమ్ లు పూర్తి కాగా, ఇప్పటికే వాటిలో 6713 ఇళ్ళ కేటాయింపులు పూర్తయ్యాయని, మిగిలిన 1561 ఇళ్ళను కూడా వారం వ్యవధిలో లబ్దిదారులకు లాటరీ పద్ధతిన, నిబంధనలను అనుసరిస్తూ పూర్తి పారదర్శకంగా కేటాయింపులు జరపాలని కలెక్టర్ ఆదేశించారు.

**మైనారిటీ సంక్షేమ పథకాలపై అవగాహన పెంపొందించాలి**

మైనారిటీల అభ్యున్నతిని కాంక్షిస్తూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజలలో అవగాహన పెంపొందించేందుకు విస్తృత చర్యలు చేపట్టాలని కలెక్టర్ భవేష్ మిశ్రా సూచించారు. మైనారిటీ సంక్షేమ శాఖ రాష్ట్ర కమిషనర్ అబ్దుల్ హమీద్ తో కలిసి అధికారులతో సమీక్ష నిర్వహించారు. షాదీ ముబారక్ పథకం కింద జిల్లాకు 19.98 కోట్ల రూపాయల నిధులను ప్రభుత్వం కేటాయించగా, 7.79 కోట్లు మాత్రమే ఇప్పటివరకు పంపిణీ జరిగిందన్నారు. ఇతర సంక్షేమ పథకాల విషయంలోనూ ఆశించిన స్థాయిలో స్పందన కనిపించడం లేదన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని వివిధ పథకాల గురించి క్షేత్రస్థాయిలో ముమ్మర ప్రచారం నిర్వహిస్తూ ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు. తద్వారా అర్హులైన ప్రతి ఒక్కరు పతకాలను సద్వినియోగం చేసుకునేలా, ప్రభుత్వ తోడ్పాటుతో లబ్ది పొందేలా చొరవ చూపాలని కలెక్టర్ హితవు పలికారు. లబ్దిదారుల ఎంపిక విషయంలోనూ అధికారులు జాప్యం చేయకుండా దరఖాస్తులను వెంటదివెంట పరిశీలిస్తూ అర్హత కలిగిన వారికి ఆమోదం తెలుపాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వి.భుజంగరావు, ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిగ్యాన్ మాల్వియ, ట్రైనీ కలెక్టర్ సురేష్, డీ.ఆర్.ఓ గీత, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, ఆర్డీఓలు రాజేంద్రకుమార్, విజయ కుమారి, డీ.ఆర్.డీ.ఓ సాయన్న, సంబంధిత శాఖల అధికారులు, అన్ని మండలాల తహసిల్దార్లు, ఎంపీడీఓలు, మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు పాల్గొన్నారు.




# లింగంపల్లిలో ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు



**సదాశివనగర్, సెప్టెంబర్ 23 (జనంసాక్షి):**
సదాశివనగర్ మండలం లింగంపల్లి గ్రామంలో పారిశుద్ధ్య పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. గ్రామంలో పరిశుభ్రతకు ప్రాధాన్యతనిస్తూ సర్పంచ్ టేక్రియాల లావణ్య రమేష్ ప్రత్యేక చర్యలు చేపట్టారు. గ్రామంలోని ప్రధాన వీధులు, డ్రైనేజీలు, పరిసర ప్రాంతాల్లో పేరుకు పోయిన చెత్తాచెదారం, పిచ్చిమొక్కలను పారిశుద్ధ్య సిబ్బందితో తొలగిస్తున్నారు. గ్రామంలో ఎక్కడా చెత్త పేరుకుపోకుండా ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య పనులు చేపట్టాలని సర్పంచ్ సిబ్బందికి సూచించారు. ప్రజలకు పరిశుభ్రమైన వాతావరణం కల్పించడంతో పాటు పారిశుద్ధ్యంపై గ్రామస్తుల్లో అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. గ్రామాభివృద్ధిలో పారిశుద్ధ్యానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని సర్పంచ్ లావణ్య రమేష్ పేర్కొన్నారు. గ్రామస్తులు కూడా తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు సహకరించాలని ఆమె కోరారు.

# డీజేలు పెడితే కేసులే..!

**పోలీసుల ఆదేశాలను బేఖాతరు చేసిన వారిపై కొరడా ఝుళిపింపు**

**ధర్మారావుపేట, అమర్లబండలో డీజేలు సీజ్..**

**ఆపరేటర్లు, మండపాల నిర్వాహకులపై కేసులు**

**సదాశివనగర్, సెప్టెంబర్ 23 (జనంసాక్షి):**
వినాయక నిమజ్జన వేడుకల్లో పోలీసుల నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని సదాశివనగర్ ఎస్సై పుష్పరాజ్ హెచ్చరించారు. నిమజ్జన కార్యక్రమాల్లో డీజేలకు ఎలాంటి అనుమతి లేదని ముందుగానే స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినప్పటికీ, వాటిని బేఖాతరు చేసి డీజేలు వినియోగించిన వారిపై పోలీసులు కేసులు నమోదు చేశారు.
సదాశివనగర్ మండలంలోని ధర్మారావుపేట, అమర్లబండ గ్రామాల్లో వినాయక నిమజ్జన కార్యక్రమాల సందర్భంగా అనుమతులు లేకుండా డీజేలను ఏర్పాటు చేసినట్లు గుర్తించిన పోలీసులు వాటిని సీజ్ చేశారు. డీజే ఆపరేటర్లపై కేసులు నమోదు చేయడంతో పాటు, నిబంధనలు ఉల్లంఘించి డీజేలకు అనుమతించిన గణేష్ మండపాల నిర్వాహకులు, వారికి సహకరించిన వ్యక్తులపై కూడా కేసులు నమోదు చేశారు.
నిమజ్జన వేడుకలు ప్రశాంతంగా, సాంప్రదాయబద్ధంగా నిర్వహించాలన్న ఉద్దేశంతో పోలీసులు ముందుగానే నిర్వాహకులకు పలు సూచనలు చేసినప్పటికీ కొందరు వాటిని పట్టించుకోకపోవడంతో ఈ చర్యలు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. ప్రజలకు ఇబ్బందులు కలిగించేలా డీజేలు, అధిక శబ్ద పరికరాలు వినియోగిస్తే ఉపేక్షించేది లేదని పోలీసులు హెచ్చరించారు. గణేష్ మండపాల నిర్వాహకులు, నిమజ్జన నిర్వాహకులు పోలీసుల సూచనలు, నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, నిబంధనలు ఉల్లంఘిస్తే సంబంధిత వ్యక్తులపై చట్ట ప్రకారం కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.






# ధాన్యం, సోయాబీన్ కొనుగోలు కేంద్రాలను వెంటనే ఏర్పాటు చేయాలి

**హున్స మహాజన సభలో రైతుల తీర్మానం**

**బోధన్, సెప్టెంబర్ 23 ( జనంసాక్షి ) :**
ధాన్యం, సోయాబీన్ కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని బుధవారం జరిగిన మహాజన సభలో రైతులు ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. హున్స సహకారం ఆధ్వర్యంలో వార్షిక మాహాజన సభ సంఘం అధ్యక్షులు బుచ్చల్వార్ రవి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు పలు తీర్మానాలు చేశారు. సంఘం ద్వారా వరి ధాన్యము మరియు సోయాబీన్ ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని, సంఘం ఆధ్వర్యంలోని పరిధిలోని రైతులు ఎక్కువగా కూరగాయలు పండిస్తారు కావున వారికి యూరియాను యాప్ ద్వారా కాకుండా పాత పద్ధతిలోనే యూరియా ఇవ్వాలన్నారు. సంఘం ద్వారా రైతులకు అందజేయుచున్న యూరియా పైన ప్రభుత్వం చెల్లించే ట్రాన్స్పోర్ట్ ని విత్ డ్రా చేసుకోవడం వలన సంఘం ఒక బస్తా యూరియా పైన 15 నుంచి 25 రూపాయల వరకు నష్టపోతున్నది తద్వారా ఇట్టి భారం రైతులపై పడుచున్నది కావున ప్రభుత్వమే పునరాలోచించి ట్రాన్స్పోర్ట్ చార్జీలను భరించి విధంగా నిర్ణయం తీసుకోవాలని కోరుతూ తీర్మానించారు. కోరమండల్ కంపెనీ హున్సా గ్రామాన్ని గ్రోమోర్ గ్రాముగా అడాప్ట్ చేసుకున్న సందర్భంగా కంపెనీ వారికి సంఘ సభ్యుల తరపున గ్రామస్తులు తరపున ధన్యవాదాలు తెలుపుతూ తీర్మానించారు. సంఘం యొక్క హున్సా గ్రామంలోని 250 ఎంటీ గోడౌను ఫ్లోరింగ్ రిపేర్ చేయడం మరియు గోదాము ముందర గదిని నిర్మించడానికి మాహాజన సభలో రైతులు తీర్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంఘ పిఐసి పాలకవర్గ సభ్యులు కులకర్ణి వినోద్ రావు, మురుగే మాధవరావు, గుమ్మడి భూమన్న, దేశ్ పేట్ రాములు, ముద్ద సంగారాం, జక్కా నాగరాజు మరియు ఏఈఓ మోజామిల్ రైతులు సంఘ సభ్యులు, సంఘ కార్యదర్శి హనుమంతరావు పాల్గొన్నారు.



# సైకిల్ యాత్రని జయప్రదం చేయండి

**బాల్కొండ న్యూస్ 23 సెప్టెంబర్ (జనంసాక్షి)**
బాల్కొండ మండల కేంద్రం లో భారతీయ జనతా పార్టీ ఆఫీసులో కిషన్ మోర్చా ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈనెల 27వ తేదీ నాడు ఆదివారం ఉదయం 10 గంటలకు బోధన్ పట్టణ కేంద్రం నుండి కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో సైకిల్ యాత్ర మొత్తం నిజాంబాద్ పార్లమెంటు లో ఒక 180 గ్రామాలు 33 మండలాలు 10 రోజులపాటు ఈ ఒక్క సైకిల్ యాత్ర కాంగ్రెస్ ప్రభుత్వము రైతులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని డిమాండ్లు రైతులను చైతన్యవంతం చేస్తూ ప్రభుత్వము ఇచ్చిన హామీలు నెరవేర్చాలని భారతీయ జనతా పార్టీ కిషన్ మోర్చా నిజాంబాద్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో పాటుకూరి తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో ఈ యొక్క కార్యక్రమం కొనసాగుతుంది విలేకరుల సమావేశంలో స్థానిక బిజెపి మండల అధ్యక్షులు నవీన్ బిజెపి కిషన్ మోర్చా జిల్లా ప్రధాన అధ్యక్షులు టి చిన్నయ్య బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# సుందరగిరి ఊర చెరువులో వినాయక నిమజ్జనానికి ప్రత్యేక ఏర్పాట్లు

- గతంలో మట్టి తవ్వకాల వల్ల చెరువులో ప్రమాదకరమైన గుంతలు
- భక్తుల రక్షణ కోసం తాత్కాలిక ఫెన్సింగ్ ఏర్పాటు..
- నిమజ్జనానికి కేటాయించిన దారిలోనే వెళ్లాలని ఉత్సవ కమిటీలకు విజ్ఞప్తి..
- సుందరగిరి సర్పంచ్ జంగ శిరీష వెంకటరమణారెడ్డి..



**చిగురుమామిడి సెప్టెంబర్ 23(జనంసాక్షి):** కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామంలో వినాయక నవరాత్రి ఉత్సవాల ముగింపు సందర్భంగా ఊర చెరువులో చేపట్టే విగ్రహాల నిమజ్జన కార్యక్రమానికి గ్రామపంచాయతీ తరపున అన్ని ముందస్తు భద్రతా చర్యలు ఏర్పాటు చేసినట్లు సర్పంచ్ జంగ శిరీష వెంకటరమణారెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిమజ్జన వేళ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశామని పేర్కొన్నారు.గతంలో రోడ్డు నిర్మాణ పనుల కోసం ఊర చెరువులో జెసిబితో మట్టి తీయడం వల్ల లోపల పెద్ద పెద్ద ప్రమాదకరమైన గుంతలు ఏర్పడ్డాయని యువతకు గుర్తు చేశారు.భక్తుల ప్రాణాలకు ఎలాంటి ముప్పు వాటిల్లకుండా ఉండేందుకు,ఆయా గుంతలు ఉన్న ప్రాంతాల చుట్టూ గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో తాత్కాలికంగా రక్షణ కంచె ఏర్పాటు చేసినట్లు వివరించారు. విగ్రహాల నిమజ్జనం కొరకు ప్రత్యేకంగా ఒక సురక్షితమైన దారిని సిద్ధం చేశామని,ఉత్సవ కమిటీలు, భక్తులు తప్పనిసరిగా ఆ దారి గుండా మాత్రమే వెళ్లి నిమజ్జనం పూర్తి చేసుకోవాలని కోరారు. ఉత్సాహంతో ప్రమాదకరమైన చోట్లకు వెళ్లవద్దని హెచ్చరించారు. గ్రామంలోని అన్ని కుల సంఘాల నాయకులు, యువకులు,మహిళలు, గ్రామ ప్రజలు ఏలాంటి అపశృతి లేదా ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు పాటించాలన్నారు.అందరూ సమన్వయంతో,భక్తి శ్రద్ధలతో ఈ నిమజ్జన వేడుకలను విజయవంతం చేయాలని సర్పంచ్, పాలకవర్గం పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మెడబోయిన రాజు, గ్రామపంచాయతీ కార్యదర్శి గోల్లేని సంపత్,వార్డు సభ్యుడు వంతడుపుల దిలీప్ కుమార్,నాంపల్లి శిరీషసురేష్,ఫీల్డ్ అసిస్టెంట్ తాళ్లపల్లి సత్యం గౌడ్, గ్రామస్తులు గైని తిరుపతి గౌడ్,గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గొర్రెలు దొంగిలించిన ఇద్దరు నిందితులతో పాటు కొనుగోలు చేసిన వ్యక్తి రిమాండ్‌కు తరలింపు: ఎస్సై జ్యోతి



**ముస్తాబాద్ సెప్టెంబర్ 23 ( జనంసాక్షి)** ముస్తాబాద్ గ్రామానికి చెందిన బండారి లింగయ్యకు చెందిన మూడు గొర్రెలు, రెండు పొట్టేళ్లను గుర్తుతెలియని వ్యక్తులు దొంగిలించారనే ఫిర్యాదుపై పోలీసులు వేగంగా స్పందించి కేసు ఛేదించారు. ముస్తాబాద్ ఎస్సై జ్యోతి వివరాలను వెల్లడించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టిన ముస్తాబాద్ పోలీసులు, దొంగతనానికి పాల్పడిన దుబ్బాక గ్రామానికి చెందిన శ్రీనివాస్, నూనె ప్రభాకర్ అనే ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకుని విచారించారు. విచారణలో తాము దొంగిలించిన గొర్రెలు, పొట్టేళ్లను తంగళ్లపల్లి మండలం అంకిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన చింతల రాజు (ఆలియాస్ రవి) అనే వ్యక్తికి అమ్మినట్లు నిందితులు అంగీకరించారు. దీంతో కొనుగోలు చేసిన చింతల రాజును కూడా పోలీసులు అరెస్ట్ చేశారు. దొంగతనానికి పాల్పడిన ఇద్దరు నిందితులతో పాటు వారి వద్ద నుంచి దొంగతనం చేసిన జీవాలను కొనుగోలు చేసిన వ్యక్తితో కలిపి మొత్తం ముగ్గురిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై జ్యోతి తెలిపారు.

## జలపతి రెడ్డి వ్యాఖ్యలను ఖండించిన మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ముద్దం శరత్ గౌడ్

### అభివృద్ధి అంశంపై బహిరంగ చర్చకు సిద్ధం



మల్లాపూర్:సెప్టెంబర్23(జనంసాక్షి) కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు జలపతి రెడ్డి చేసిన వ్యాఖ్యలను మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ముద్దం శరత్ గౌడ్ ఖండించారు. మల్లాపూర్‌లోని బీఆర్ఎస్ పార్టీ మండల కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ, గత మూడు సంవత్సరాల కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో జరిగిన అభివృద్ధి, గత తొమ్మిది సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో జరిగిన అభివృద్ధిపై బహిరంగ చర్చకు తాము సిద్ధంగా ఉన్నామని తెలిపారు."కొద్దిగా ఓపిక పట్టండి.. ప్రజలే తగిన గుణపాఠం చెప్పడం ఖాయం. నామినేటెడ్ పదవులతో కాకుండా ప్రజాక్షేత్రంలో గెలుపొందాలి" అని శరత్ గౌడ్ అన్నారు. దమ్ముంటే భారతమాత కూడలి వద్దకు వచ్చి అభివృద్ధిపై బహిరంగ చర్చకు రావాలని జలపతి రెడ్డికి సవాల్ విసిరారు. మండల పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడిని పక్కన కూర్చోబెట్టి జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడిగా ప్రత్యేకంగా కుర్చీ వేసుకుని కూర్చోవడంపై ఆయన ప్రశ్నించారు. ాయకులకు పదవులు ఇవ్వడంతో పాటు వారికి తగిన గౌరవం, విలువ ఇవ్వాలని సూచించారు. "ఏ పార్టీ నాయకులు ఏం చేస్తున్నారో ప్రజలందరికీ స్పష్టంగా తెలుసు" అని అన్నారు. ప్రస్తుత ప్రభుత్వ హయాంలో యూరియా కొరత, విద్యుత్ కోతలతో రైతులు ఇబ్బందులు పడుతున్నా రని, పింఛన్లు, కళ్యాణలక్ష్మి పథకంలో బంగారం, దళితులకు రూ.12 లక్షల హామీ వంటి అంశాల్లో ప్రభుత్వం ఇచ్చిన హామీలపై ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.షుగర్ ఫ్యాక్టరీ విషయంలో గతంలో ఎన్నో హామీలు ఇచ్చారని, ఇప్పటికైనా ఫ్యాక్టరీ ప్రారంభానికి చర్యలు తీసుకోవాలని శరత్ గౌడ్ అన్నారు. "మళ్లీ ఆనాటి రోజులు తెచ్చిన కాంగ్రెస్.. షుగర్ ఫ్యాక్టరీ ప్రారంభానికి తాళం చెవులు దొరకడం లేదా మీకు?" అని ప్రశ్నించారు.ప్రజల్లోనే తేల్చుకుందా మని అంటున్న వారు నిజంగా సిద్ధంగా ఉంటే సహకార సంఘాల ఎన్నికలను నామినేటెడ్ పద్ధతిలో కాకుండా ప్రజాక్షేత్రంలో నిర్వహించాలని, అలాగే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు కూడా నిర్వహించాలని శరత్ గౌడ్ డిమాండ్ చేశారు.ఇప్పటికైనా రాజకీయ విమర్శలకు పరిమితం కాకుండా ప్రజా సమస్యలు, రైతుల సమస్యలు, ప్రాంత అభివృద్ధిపై దృష్టి సారించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చిట్యాల లక్ష్మణ్, మాజీ సర్పంచ్ గోవింద్ నాయక్, నాయకులు పెద్దిరెడ్డి లక్ష్మణ్, సిద్ధ బాలరాజు తదితరులు పాల్గొన్నారు.



# రైతుల సహకారంతో రహదారి విస్తరణ

**ముస్తాబాద్ సెప్టెంబర్ 23( జనంసాక్షి)** ముస్తాబాద్ మండలం వెంకట్రావుపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ సురభి దశరథరావు ఆధ్వర్యంలో రైతులతో మాట్లాడి వారి సహకారంతో రహదారి విస్తరణ పనులు చేపట్టారు. రైతులకు పొలాల కాడికి పోవడానికి చాలా ఇబ్బందికరంగా ఉండేది ఆ ఇబ్బందిని తొలగించడానికి మట్టి రోడ్డును ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్, వార్డు సభ్యులు , పంచాయతీ కార్యదర్శి రాజు, రైతులు పాల్గొన్నారు.

# ఆర్థిక అక్షరాసత్య, డిజిటల్ లావాదేవీలపై అవగాహన

**ముస్తాబాద్ సెప్టెంబర్ 23( జనంసాక్షి)** ముస్తాబాద్ మండలం రామలక్ష్మంణ పల్లె, ఆవునూర్ గ్రామాలలో కేడీసీ బ్యాంక్ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత డిజిటల్ లావాదేవీలపై కళాకారులతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు .ఈ ఈ సందర్భంగా డిజిటల్ లావాదేవీలు. బ్యాంకింగ్ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. కేడీసీ బ్యాంక్ మేనేజర్ ముద్ద శ్రీనివాస్ రెడ్డి , ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రేసు రఘు, ఉపసర్పంచ్ శ్రీనివాస్, డైరెక్టర్ గన్నె నర్సింలు, గ్రామస్తులు కళాకారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# మృతుల కుటుంబాలను పరామర్శించిన మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్



**సైదాపూర్ సెప్టెంబర్ 23( జనంసాక్షి)** సైదాపూర్ మండలంలో ఇటీవల మృతి చెందిన పలువురి కుటుంబాలను రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ పరామర్శించారు.దుద్దెనపల్లి గ్రామంలో ఇటీవల మృతి చెందిన కుందేళ్ల కనకమ్మ, అప్పిడి సుభద్ర, బోరగల్ల పోచమ్మ కుటుంబాలను మంత్రి పరామర్శించారు. అనంతరం సైదాపూర్‌లో అనగొని రవీందర్ గౌడ్, మొలగూరి వసంత కుటుంబాలను, సోమారం గ్రామంలో కోల లావణ్య, బూడిద వీరమ్మ కుటుంబాలను వారి నివాసాలకు వెళ్లి పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయా కుటుంబాల సభ్యులతో మాట్లాడి వారి పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించిన మంత్రి పొన్నం ప్రభాకర్, వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కుటుంబ సభ్యులకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని, అవసరమైన సమయంలో అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చాడ కొండల్ రెడ్డి మార్కెట్ చైర్మన్ దొంత సుధాకర్ వెన్నంపల్లి సహకార సంఘం అధ్యక్షులు పంతంగి రవీందర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు గుండారపు శ్రీనివాస్ సోమరం సర్పంచ్ కందుల అనిత అంజి ఉప సర్పంచ్ వీరగోని సదానందం వార్డు సభ్యులు పడాల తిరుపతి రాములు వివిధ గ్రామాల సర్పంచులు నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.